
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
15 మార్చి 2026
సంపుటి 03
సంచిక 157
పేజీలు 9
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

## రిజర్వాయర్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం



- కాలువల భూసేకరణకు రూ.30 కోట్లు కేటాయించాలని డిమాండ్
- కొత్త ఆయకట్టు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యాఖ్య
- రైతుల సమస్యలపై మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసిన హరీష్ రావు

**సిద్దిపేట, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించిన రిజర్వాయర్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. ఈ విషయంపై రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. అన్నపూర్ణ, రంగనాయకసాగర్, శ్రీకొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ల అభివృద్ధి పనులు గత రెండేళ్లుగా నిలిచిపోయాయని లేఖలో పేర్కొన్నారు. 2020 నుంచి 2023 మధ్య కాలంలో ఈ రిజర్వాయర్ల ద్వారా ప్రధాన మరియు డిస్ట్రిబ్యూటరీ కాలువలను పూర్తి చేసి సిద్దిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించామని హరీష్ రావు తెలిపారు. ప్రతి యాసంగి కాలంలో కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్‌డ్యామ్‌లు మరియు నేరుగా

➤ మిగతా 2వ పేజిలో..




## బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం

- మంత్రి సీతక్క
- షీ స్పార్క్స్ 2026 కార్యక్రమంలో ప్రసంగం
- ప్రజాస్వామ్యం ఇచ్చిన అవకాశాలతోనే మార్పు సాధ్యమైంది
- మహిళల ఆర్థిక సాధికారతపై ప్రభుత్వ చర్యలు

**న్యూఢిల్లీ, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు తన జీవిత ప్రయాణం ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాల ఫలితమని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ దనసరి అనసూయ తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ముందంజలో ఉన్న మహిళా నాయకులను ఒక వేదికపైకి తీసుకువచ్చిన 'షీ స్పార్క్స్ 2026' కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఢిల్లీలోని ఐఐటీ ప్రాంగణంలో జాతీయ మీడియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తన జీవిత ప్రయాణం, ప్రజాసేవలోకి వచ్చిన విధానం, మంత్రిగా తీసుకున్న కీలక నిర్ణయాలపై నిర్వాహకులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానాలు ఇచ్చారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

➤ మిగతా 2వ పేజిలో..

## ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారు: వైఎస్ షర్మిల

- పాయకరావుపేటలో శ్రామికులతో కలిసి కరువు పని
- కాంగ్రెస్ పరిరక్షణ యాత్రలో భాగంగా కార్యక్రమం
- 100 రోజుల ఉపాధిపై కార్మికులకు భరోసా



**పాయకరావుపేట, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు ముఖ్యమైన ఆధారమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. గ్రామాల్లో పేదరికాన్ని తగ్గించి, వలసలను నిరోధించి, గ్రామ స్వరాజ్యాన్ని బలోపేతం చేసిన గొప్ప పథకం ఇదేనని ఆమె తెలిపారు. అయితే ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని బలహీనపరుస్తోందని ఆమె ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా పాయకరావుపేటలో శ్రామికులతో కలిసి ఆమె కరువు పనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో తగిన పనులు కల్పించకుండా

➤ మిగతా 2వ పేజిలో..

## ఇరాక్‌లో విమాన ప్రమాదం.. అమెరికా వైమానిక దళ అధికారి మృతి



- కేసీ--135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో విషాదం
- మొత్తం ఆరుగురు సిబ్బంది మృతి చెందిన ఘటన
- పైలట్ అరియానా బూషే మరణంపై సంతాపం

**బాగ్దాద్, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** పశ్చిమ ఇరాక్‌లో జరిగిన విమాన ప్రమాదంలో అమెరికా వైమానిక దళానికి చెందిన పైలట్ ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా ఎ. బూషే మృతి చెందినట్లు సమాచారం. కేసీ--135 స్ట్రాటోట్యాంకర్ విమానం కూలిపోవడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న మొత్తం ఆరుగురు సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

- రైతులు దండిగా ఆయిల్ పామ్ సాగు చేయాలి
- నర్మెట్ల ఆయిల్ పామ్ సందర్శించిన మంత్రులు
- 22న సిఎం చేతుల మీదుగా ప్రారంభిస్తునాం
- వెల్లడించిన తుమ్మల నాగేశ్వర రావు



➤ మిగతా 2వ పేజిలో..



## పెళ్లికి నిరాకరించిందని యువతికి ఎయిడ్స్ రక్తం ఇంజెక్ట్ చేసిన యువకుడు

- పోచారంలో దారుణ ఘటన
- వివాహం నిరాకరించడంతో కక్ష తీర్చుకున్న నిందితుడు
- నిందితుడు మనోహర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 14 ((తరంగాలు ప్రతినిధి):** హైదరాబాద్ నగర పరిధిలోని పోచారం ప్రాంతంలో అమానుష ఘటన వెలుగులోకి వచ్చింది. పెళ్లికి నిరాకరించిందనే కోపంతో ఓ యువకుడు యువతిపై దారుణానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. యువకుడు మనోహర్ అనే వ్యక్తి యువతికి ఎయిడ్స్ ఉన్న రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించినట్లు పోలీసులు వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం, బాధిత యువతికి మనోహర్‌తో వివాహం నిశ్చయమైంది. అయితే అనంతరం

➤ మిగతా 2వ పేజిలో..

# గిరిజన గ్రామాలకు జీవనాడిగా రహదారులు

- ఓనూరు -- నందిగరువు పీఎం జన్మన్ రహదారి పరిశీలన
- 655 గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే భారీ ప్రణాళిక
- కేంద్ర -- రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అభివృద్ధి పనులు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్




**పాడేరు, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు పరిధిలోని ఓనూరు -- నందిగరువు మధ్య నిర్మిస్తున్న పీఎం జన్మన్ రహదారి పనులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరిశీలించారు. మారుమూల గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే ఈ రహదారులు స్థానిక ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పీవీటీజీ గిరిజన సముదాయాలకు ఈ రహదారులు జీవనాడిలా మారనున్నాయని అన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడం ద్వారా ఆరోగ్యం, విద్య, ఉపాధి అవకాశాలు మరింతగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఇప్పటివరకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అనేక గ్రామాలకు ఈ రహదారులు పెద్ద మార్పు తీసుకురానున్నాయని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పవన్ కళ్యాణ్ తెలిపారు. పీఎం జన్మన్ పథకం సహా కేంద్ర పథకాల ద్వారా రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో భారీ స్థాయిలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.
ఈ పథకం కింద రాష్ట్రంలో మొత్తం 655 గిరిజన గ్రామాలకు కనెక్టివిటీ కల్పించేందుకు సుమారు 1,069 కిలోమీటర్ల రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఇందుకోసం దాదాపు రూ. 1005 కోట్ల వ్యయంతో

➤ మిగతా 2వ పేజిలో..

# రిజర్వాయర్ల అభివృద్ధిపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

➢ మొదటి పేజీ తరువాయి

ఆయకట్టుకు నీరు అందించడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందని పేర్కొన్నారు. దీని వల్ల పంట దిగుబడులు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని ఆయన విమర్శించారు. గత 27 నెలలుగా రిజర్వాయర్ల అభివృద్ధికి సంబంధించి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, ఈ కాలంలో ఒక్క గజం కాలువ కూడా తవ్వలేదని హరీష్ రావు పేర్కొన్నారు. మైనర్ మరియు సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై పలుమార్లు లేఖల ద్వారా, ఫోన్ ద్వారా మరియు వ్యక్తిగతంగా కూడా మంత్రి దృష్టికి తీసుకువచ్చినట్లు హరీష్ రావు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన "తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు" అనే నినాదం సిద్దిపేట జిల్లాలో అమలు చేసే అవకాశం ఉన్నప్పటికీ నిర్లక్ష్యం వల్ల అది సాధ్యం కావడం లేదని విమర్శించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్ ప్యాకేజ్--10 కోసం రూ.15 కోట్లు, రంగనాయకసాగర్ ప్యాకేజ్--11 కోసం రూ.15 కోట్లు కేటాయించాలని హరీష్ రావు లేఖలో కోరారు. మొత్తం రూ.30 కోట్లు కేటాయిస్తే భూసేకరణ పూర్తయ్యి అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా కొత్త ఆయకట్టు పనులు ముందుకు సాగడం లేదని హరీష్ రావు విమర్శించారు. వేలాది మంది రైతులు ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారని, వెంటనే కాలువల నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం నిధులు మంజూరు చేయాలని రైతుల తరపున ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారు: వైఎస్ షర్మిల



➢ మొదటి పేజీ తరువాయి

కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె విమర్శించారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని, అలాంటి కీలక పథకాన్ని బలహీనపరచడం సరైంది కాదని ఆమె అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గ్రామీణ కార్మికులకు 100 రోజుల ఉపాధి కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించేందుకు పోరాటం కొనసాగిస్తామని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. గ్రామీణ పేదల జీవనోపాధిని కాపాడేందుకు మరియు వారికి హక్కుగా లభించాల్సిన ఉపాధిని నిర్ధారించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆమె తెలిపారు.

## ఆయిల్ పామ్‌కు ఉజ్వల భవిష్యత్

**సిద్దిపేట,మార్చి14 (తరంగాలు ప్రతినిధి):** రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. రైతులు ధైర్యంగాఆయిల్ పామ్ పంట వేయాలని సూచించారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ సాగుచేయాలన్నారు. రైతులు క్రాప్ డైవర్షన్ వైపు మారాలని లేకపోతే రైతులకు నష్టం జరుగుతుందన్నారు . సిద్దిపేట జిల్లా నర్మేటట్టలో మార్చి 22న సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మంత్రి పొన్నంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి తుమ్మల.. 'తెలంగాణకు సిద్దిపేట కేంద్రంగా ఉంటుంది అందుకే ఇక్కడ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మొదలు పెట్టాం. ఇక్కడ రూ. 40 కోట్లతో రిఫైరీ ఆయిల్ యూనిట్ కూడా ప్రారంభిస్తాం. రైతులు పండించిన వేస్టేజ్ గెలలతో విద్యుత్ తయారు చేస్తాం. కేంద్రం వరి ధాన్యం కొనబోమని చెబుతోంది.రబీలో కూడా అత్యధికంగా మనమే వరి పండిస్తున్నాం. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉండటంతో ఎక్కువ సాగు చేస్తున్నారు. నా వరి పొలంలో కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్నా. ఇక్కడ ఉన్న బాలకృష్ణ దళిత రైతు ధైర్యంతో ఆయిల్ పామ్ సాగు చేసి లాభాలు పొందుతున్నారు. ప్రతి రైతు ఆయిల్ ఫామ్ సాగు చేయాలి... సాగు కావాల్సిన అన్ని సబ్సిడీ ప్రభుత్వం మీకు ఇస్తుంది. నేను మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు రూ. 12 వేలకు టన్ను ఉంటే... కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే ఇప్పుడు రూ.21 వేలకు టన్ను చేశాం. రైతులను కష్టాల నుంచి తప్పించాలన్న.. గ్రామాలు పచ్చగా ఉండాలన్నా హార్టికల్చర్ క్రాప్స్ వేయాలి. నేను నా సొంత పొలంలో వక్క సాగు చేస్తున్న... ఆయిల్ పామ్ సాగులో ఇంటర్ క్రాప్ పంటలకు కూడా సబ్సిడీ ఇస్తాం. 30 జిల్లాలో పామ్ ఆయిల్ ఎ÷-లాంటేషన్ జరుగుతుంది . రైతులకు ఎలాంటి ఇబ్బంది లేని పంట పామ్ ఆయిల్ . తెలంగాణలోని అన్ని జిల్లాల రైతులను ఇక్కడికి పిలుస్తాం. వారికి కావాల్సిన స్టాల్స్ అన్ని పెడతాం' అని అన్నారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ... మధ్య గుజరాత్ వెళ్లినప్పుడు అక్కడ పాల సేకరణ గ్రామీణ స్థాయి నుండి జరుగుతుంది..అక్కడ అమూల్ పాలు దేశ వ్యాప్తంగా వ్యాపించాయి. ఇక్కడ ఆయిల్ పామ్ ఆయిల్ తుమ్మల నాగేశ్వరరావు స్టార్ట్ చేశారు.. ప్రతి జిల్లాలకు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించాలని బావిస్తున్నాం. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ గతంలో ప్రతిపాదనలు జరిగినప్పటికీ 300 కోట్లు కేటాయించి

తుమ్మల నాగేశ్వరరావు పనులు పూర్తి చేయించారు. ఈ ప్రాంత రైతాంగానికి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ ప్రాంత రైతులు ఆయిల్ ఫామ్ పై దృష్టి సారించాలి..మా ప్రాంతంలో ఆయిల్ ఫామ్ పంట పండదు అనే అపోహ నుండి తుమ్మల బయటకు తీసుకొచ్చారు. ఇక్కడి రైతులు ఆయిల్ ఫామ్ పై ఆసక్తి చూపుతున్నారు. ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలనీ ఈ ప్రాంత రైతులను కోరుతున్నా అని పొన్నం అన్నారు

# బుల్లెట్ నుంచి బ్యాలెట్ వరకు నా జీవితం

➢ మొదటి పేజీ తరువాయి

సమాజంలో మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. వ్యాపారవేత్తలు, పరిశోధకులు, ఐటీ నిపుణులు, రచయితలు, కళాకారులు, పరిపాలనాధికారులు వంటి అనేక రంగాల్లో ప్రతిభ చూపుతున్న మహిళలను ఒకే వేదికపైకి తీసుకురావడం సంతోషకరమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మహిళల నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయడంలో సహాయపడతాయని చెప్పారు. తాను రాజకీయ కుటుంబం నుంచి రాలేదని, ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఆదివాసీ కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొంటూ ప్రజాసేవలోకి వచ్చానని గుర్తుచేశారు.ఒకప్పుడు అన్యాయం, దోపిడీకి వ్యతిరేకంగా నక్సలైట్ ఉద్యమంలో పనిచేసిన తన జీవితం తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం పెరిగి ప్రధాన ప్రవాహంలోకి వచ్చానని మంత్రి తెలిపారు. విద్య ద్వారా జీవితాన్ని మార్చుకోవచ్చని నమ్మి న్యాయ విద్యను అభ్యసించి న్యాయవాదిగా పనిచేశానని, అనంతరం ప్రజల సేవ కోసం ఎన్నికల రాజకీయాల్లోకి ప్రవేశించానని చెప్పారు. ఒకప్పుడు న్యాయస్థానంలో నిందితురాలిగా నిలిచిన తాను, తర్వాత అదే కోర్టులో న్యాయవాదిగా నిలిచిన సందర్భం తన జీవితంలో పెద్ద మలుపు తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి వివరించారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా రాష్ట్రంలో 46 లక్షలకుపైగా మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి సామాజిక, ఆర్థిక మార్పుకు దోహదపడుతున్నారని చెప్పారు. బ్యాంకు లింకేజీలు, చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాలకు రుణాలు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తూ మహిళలను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి విధానం ద్వారా మహిళలకు పెద్ద స్థాయిలో వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని మంత్రి చెప్పారు. స్వయం సహాయక సంఘాలు బస్సులు నిర్వహించడం, కమ్యూనిటీ క్యాంటీన్లు నడపడం, వరి కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం, పాఠశాల యూనిఫార్మ్‌లు తయారు చేయడం వంటి అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాయని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ ద్వారా గ్రామీణ మహిళలు తమ ఉత్పత్తులను నగర మార్కెట్‌కు నేరుగా విక్రయించే అవకాశాన్ని కల్పించామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు బలపడతాయని, సమాజం అభివృద్ధి చెందుతుందని మంత్రి సీతక్క అన్నారు.

## ఇరాక్‌లో విమాన ప్రమాదం.. అమెరికా వైమానిక దళ అధికారి మృతి

➢ మొదటి పేజీ తరువాయి

అధికారులు వెల్లడించారు. సైనిక విధులు నిర్వహిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరగడం అమెరికా వైమానిక దళాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. ఫస్ట్ లెఫ్టినెంట్ అరియానా బూషే తన సేవా కాలంలో ఎంతో నిబద్ధతతో పనిచేసిన అధికారిగా గుర్తింపు పొందారు. ఆమెకు విమానయానంపై అపారమైన ఆసక్తి ఉండేదని, విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో పనిచేసేవారని సహచరులు గుర్తుచేసుకున్నారు. విమాన ప్రమాదం ఎలా జరిగింది అనే అంశంపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టారు. సైనిక విధుల్లో ప్రాణాలు కోల్పోయిన సిబ్బందికి అమెరికా వైమానిక దళ అధికారులు నివాళులర్పించారు. అరియానా బూషే మృతి పట్ల సహచరులు, కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతి కాల్ సైన్ వెనుక ఒక వ్యక్తి జీవితం, కుటుంబం, కలలు ఉంటాయని గుర్తుచేసుకుంటూ ఆమెకు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన గ్రామాలకు జీవనాడిగా రహదారులు



➢ మొదటి పేజీ తరువాయి

పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ రహదారులు పూర్తయ్యే సరికి ఎన్నో మారుమూల గ్రామాలు రవాణా సౌకర్యంతో అనుసంధానమవుతాయని చెప్పారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు సాధ్యమవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా రహదారి సౌకర్యం లేని గిరిజన గ్రామాలకు ఇప్పుడు రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తోందని



తెలిపారు. గిరిజన సంక్షేమంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చూపుతున్న చొరవకు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా అమలు చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం కీలకమని చెప్పారు. రాష్ట్రంలోని చివరి గ్రామం వరకు అభివృద్ధి చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.


## పెళ్లికి నిరాకరించిందని యువతికి ఎయిడ్స్ రక్తం ఇంజెక్ట్ చేసిన యువకుడు

మనోహర్‌కు ఎయిడ్స్ ఉన్నట్లు యువతికి తెలిసింది. దీంతో ఆమె ఆ వివాహానికి నిరాకరించినట్లు సమాచారం. ఈ విషయం మనోహర్‌కు ఆగ్రహం కలిగించడంతో యువతిపై కక్ష పెంచుకున్నాడు.

ఈ నెల 11న యువతి ఇంటికి వెళ్లిన మనోహర్, మరోసారి పెళ్లి విషయంపై మాట్లాడే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. యువతి మరోసారి వివాహానికి నిరాకరించడంతో ఆగ్రహానికి గురైన మనోహర్ ఆమెకు ఎయిడ్స్ ఉన్న రక్తాన్ని ఇంజెక్షన్ ద్వారా ఎక్కించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనతో యువతి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితుడు మనోహర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు, బాధిత యువతికి వైద్య చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## ప్రజా ఉద్యమాల నుంచి పుట్టిన జనసేన

- పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రయాణం
- ప్రజా సమస్యలపై పోరాటమే పార్టీ లక్ష్యం
- యువతకు కొత్త ఆశలను నింపిన రాజకీయ శక్తి
- రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన జనసేన




**డెస్క్, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ ప్రయాణం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సినీ నటుడిగా ప్రజల్లో విశేష ఆదరణ పొందిన పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి ప్రజా సమస్యలపై స్వరం వినిపించాలనే లక్ష్యంతో జనసేన పార్టీని స్థాపించారు. ప్రజల సమస్యలను నేరుగా రాజకీయ అజెండాగా తీసుకుని వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఆయన ఈ రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి రావడం రాష్ట్ర యువతలో కొత్త ఆశలను నింపింది. రాజకీయాల్లో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అవసరమనే భావనను ఆయన బలంగా ప్రస్తావించారు. సామాన్య ప్రజల సమస్యలను నేరుగా ప్రస్తావిస్తూ రాజకీయాల్లో కొత్త సంస్కృతి తీసుకురావాలని ఆయన పలుమార్లు పేర్కొన్నారు.

జనసేన పార్టీ ప్రారంభం నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం స్వరం వినిపిస్తూ ముందుకు సాగుతోంది. రైతుల సమస్యలు, నిరుద్యోగం, సామాన్య ప్రజల జీవన సమస్యలు, విద్య మరియు వైద్యం వంటి అంశాలపై పార్టీ తరచూ పోరాటాలు నిర్వహించింది. ప్రభుత్వ విధానాల్లో ప్రజల ప్రయోజనాలు ప్రతిబింబించాలని పార్టీ డిమాండ్ చేస్తూ ఉద్యమాలు చేపట్టింది. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. గ్రామాలు, పట్టణాలు తిరుగుతూ ప్రజల సమస్యలను వినడం, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం ఆయన రాజకీయ విధానంగా నిలిచింది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేయాలని ఆయన తరచూ పేర్కొంటూ వచ్చారు. యువతకు రాజకీయాల్లో భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యంతో జనసేన పార్టీ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. యువతలో చైతన్యం తీసుకువచ్చి సమాజంలో మార్పు తీసుకురావాలని పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. రాజకీయాల్లో యువత పాత్ర కీలకమని ఆయన పలుమార్లు చెప్పారు.

జనసేన పార్టీ కార్యకలాపాల్లో సామాజిక సేవకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. విపత్తుల సమయంలో సహాయక చర్యలు చేపట్టడం, పేదలకు ఆహారం పంపిణీ చేయడం, రక్తదాన శిబిరాలు నిర్వహించడం వంటి కార్యక్రమాల్లో పార్టీ కార్యకర్తలు ముందుంటున్నారు. ప్రజా సేవే రాజకీయాల అసలు ఉద్దేశమని పవన్ కళ్యాణ్ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుంటారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం పారదర్శక పరిపాలన, అవినీతి రహిత పాలన అవసరమని పవన్ కళ్యాణ్ తరచూ చెబుతూ ఉంటారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం ఉండాలని ఆయన అభిప్రాయపడుతున్నారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేదలకు ఆహార పంపిణీ, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు దగ్గరవుతున్నారు. పార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని కార్యకర్తలు ఆశిస్తున్నారు.

ప్రజల సమస్యలపై పోరాటం కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పార్టీ నాయకత్వం భావిస్తోంది. భవిష్యత్తులో ప్రజల ఆశయాలను ప్రతిబింబించే రాజకీయ శక్తిగా జనసేన పార్టీ మరింత బలపడాలని కా ర్య క ర్త లు ఆకాంక్షిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పరిపాలన, సమగ్ర అభివృద్ధి అనే లక్ష్యాలతో పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పార్టీ తన ప్రయాణాన్ని కొన సాగిస్తోందని నాయకులు పేర్కొంటున్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 15 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## 12వ వార్డులో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్రా పర్యటన



**ఇల్లందు ప్రతినిధి మార్చి14,( తరంగాలు):** ఈరోజు ఉదయం ఇల్లందు పట్టణంలోని 12వ వార్డులో, వార్డు కౌన్సిలర్ రంప రమ్య జాన్సన్ ఆధ్వర్యంలో, చైర్మన్ పర్యటన కొనసాగింది. వార్డులోని నర్సరీని, అలాగే పార్కు గేటు ఏర్పాటుకు పరిశీలన చేయడం జరిగింది. నర్సరీ అభివృద్ధికి, వార్డులోని పార్కు గేటు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డులోని ముఖ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇల్లందులో నూతనంగా 5జీ ఫైబర్ నెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య




**ఇల్లందు ప్రతినిధి మార్చి14,( తరంగాలు):** ఇల్లందు పట్టణ పరిధిలోని జగదాంబ సెంటర్ లో. ఎయిర్టెల్ ఫైబర్ 5జీ నెట్ ప్రారంభోత్సవం సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి, ముఖ్య అతిధిగా హజరై సంభంధిత పార్టనర్స్ తో కలిసి కేక్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య,వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మున్సిపాలిటి చైర్మెన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్,వైస్ చైర్మెన్ పెండేల రాజు,స్థానిక కౌన్సలర్స్ గందె పద్మ,మెరుగు కార్తీక్, నాయకులు సదానందం,పడిదల నవీన్,ఎయిరెటెల్ పార్టనర్ గుగులోత్ వెంకటేష్, పార్థసారథి, అనిల్,భాస్కర్,రాంబాబు తదితరులు పాల్గోన్నారు.

## బాలాజీ నగర్ పంచాయితీలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఇల్లందు ప్రతినిధి మార్చి14,( తరంగాలు):** ఇల్లందు మండలం బాలనగర్ పంచాయతీ 9వ వార్డులో, నోవా ఇంటి ముందు నుండి గ్రామపంచాయతీ కాంపౌండ్ వరకు. సిసి రోడ్డు పనులు సర్పంచ్ పాయం స్వాతి, వార్డు మెంబర్ పొడుగు విజయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సైదులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాయ ఆంజనేయులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్





**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి. 14, తరంగాలు:** కేసముద్రం మున్సిపాలిటీ 13వ వార్డుకి చెందిన దూదిమెట్లనిర్మలా-మల్లికార్జున్ ల కుమార్తె రష్మిత నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన కేసముద్రం మున్సిపల్ చైర్మన్ బానోత్ సునీత-వెంకన్న వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో బండి సుజాత,అల్లం పద్మ,కాట్రేవుల సంధ్య,నగరబోయిన సునీత,తండా మహేశ్వరి,శ్రీదేవి,అల్లం గణేష్,తోట అఖిల్,కాట్రేవుల హరి కృష్ణ,కార్తీక్ యాదవ్,రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

# 108 వెంకన్న కొడుకు వివాహానికి హాజరైన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మిగౌడ్

- **నూతన వధూవరులను ఆశీర్వదించిన మాలమహానాడు నేతలు - పిల్లి సుధాకర్ ,మన్నే బాబురావు**



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి. 14,తరంగాలు:** ఇనుగుర్తి మండల కేంద్రంలోని పుప్పాల పద్మా - వెంకన్న (108 వెంకన్న) కుమారుడి రమ్య - రాకేష్ ల వివాహ వేడుక శనివారం అత్యంత అట్టహాసంగా, వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి మహబూబాబాద్ గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్ చిలువేరు, మాలమహానాడు జాతీయ కార్యదర్శి మన్నే బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ముఖ్య అతిధులు గా పాల్గొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, పిల్లా పాపలతో భవిష్యత్ ని



ఆనందంగా గడపాలని నూతన వధూవరులను ఆశీర్వధించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుజ్జు నూరి బాబురావు,జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ హాజరై వారితో పాటు అద్దంకి యువసేన గార ఉపేందర్, మానుకోట జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్, పప్పుల వెంకన్న (టీచర్), పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు ఎనమాల రాకేష్, కారం ప్రశాంత్, అనపర్తి నాగేష్ , ఎల్ఐసి ఉప్పలయ్య, ఏఎన్ఎం కవిత, పలుస రాకేష్ గౌడ్ తదితరులు హాజరై వివాహ వేడుకలో పాలుపంచుకున్నారు. స్థానిక ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు మరియు గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ వేడుక ఇనుగుర్తి మండల హెడ్‌క్వార్టర్స్‌లో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వచ్చిన అతిథులందరినీ 108 వెంకన్న కుటుంబ సభ్యులు సాదరంగా ఆహ్వానించి సత్కరించారు.

# ఆంజనేయస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 14,(తరంగాలు):** మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప్పుగల్ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేస్తున్న గ్రామ ప్రజలకు, సహకారం అందిస్తున్న దాతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఉప్పుగల్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 30ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్నానని, ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడారి సాంబారాజు , సత్యనారాయణరెడ్డి,కొడారి కనకయ్య, శ్రీధం ",రాజుగౌడ్,మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి మరణాన్ని దిగమింగి,పదవ తరగతి పరీక్షకు హాజరైన విద్యార్థి



**తరంగాలు ఖమ్మం జిల్లా :** ఖమ్మం : హృదయ విదారకరమైన సంఘటన ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని బత్తులపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న గండేపల్లి మణికంఠ అనే విద్యార్థి శనివారం తన వార్షిక పరీక్షలు రాయాల్సి ఉంది. శుక్రవారం తెల్లవారుజామున తన తండ్రి గండేపల్లి కొండలరావు అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించాడు. పితృ వియోగాన్ని దిగమింగుకొని పదో తరగతి పరీక్ష హాజరు కావడం తోటి విద్యార్థులు, గ్రామస్థుల హృదయాలను కలచివేసింది. కొండలరావు డిగ్రీ వరకు చదివి ఉన్నత చదువులు చదివే స్తొమత లేకపోవడంతో గ్రామంలోనే ఉంటూ వ్యవసాయ పనులకు వెళుతూ భార్య పిల్లలను పోషిస్తున్నాడు. ఇటీవల కామెర్ల వ్యాధి రావడంతో కొండలరావు మంచానికే పరిమితం అయ్యాడు. దీంతో కుటుంబ భారం కొండలరావు భార్య శ్రీలక్ష్మి మీద పడింది. వైద్యం చేయించుకునే స్తోమత లేక వ్యాధి ముదరడంతో ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచాడు. కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబ పరిస్థితి దిక్కు తోచకుండా ఉంది. తనకు ఉన్నత చదువులు చదవాలని ఉందని.. దాతల సాయం కోసం ఆర్థిస్తున్నాడు. కొండలరావు మరణం బత్తుల పల్లి గ్రామంలో తీవ్ర విషాదం మిగిలింది.

# 1ఎల్ కాలువకు నీరు ఆపకుండా విడుదల చేయాలి





**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 14,(తరంగాలు ):** మండలంలోని తీగరం, హిమ్మత్ నగర్ గ్రామాల మధ్యలోని 1ఎల్ కాలువను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరిశీలించారు. కాలువ వెంట క్షేత్ర స్థాయిలో తిరుగుతూ రైతుల పంటలకు సరిపడా నీరు అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. దింతో రైతులు పంటలకు సరిపోను నీరు రావడం లేదని రైతులే విడతల వారీగా పంటలకు నీరు పెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే కి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1ఎల్ కాలువకు నీటి విడుదలను ఆపకూడదని అధికారులుకు సూచించారు. సరిపోను నీరు లేక రైతులే విడతల వారీగా నీరు పెట్టుకుంటున్నారని అన్నారు. ఈ సమయంలో నీటి విడుదల ఆపితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నారు. కావున ఏప్రిల్ 10వ తేదీ వరకు ఆపకుండా నీటి విడుదల చేయాలని తెలిపారు. ప్రస్తుతం చేస్తున్న దానికంటే నీటి విడుదలను పెంచాలని 1ఎల్ కాలువకు 50క్యూసెక్కుల నీటి విడుదల చేయాలని అప్పుడే 6 వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించగలమని వెల్లడించారు. మెయిన్ కెనాల్ కు రెగ్యులేటర్, షేటర్ ఏర్పాటు చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. వచ్చే వర్షాకాలం వరకు 1ఎల్ కాలువ లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువ పనులకు రైతులు కూడా సహకరించాలని కోరారు. రైతులు సహకరిస్తేనే పనులు త్వరితగతిన పనులు పూర్తి చేయగలుగుతామని అన్నారు. రైతులు సమన్వయంతో పరస్పర సహకారంతో నీటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంట్రాక్టర్లు, రైతులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఆంజనేయస్వామి ఆలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 14,(తరంగాలు):** మండలంలోని ఉప్పుగల్ గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య . ఈ కార్యక్రమంలో , మహిళ మండల అధ్యక్షులురాలు గోలి కవిత రెడ్డి,చిరంజీవి,మాజీ ఉపసర్పంచ్ నరేష్ గౌడ్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దన్నసారి గ్రామం మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, మార్చి.14, తరంగాలు:** శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రాజీవ్ నగర తండా గ్రామనికి చెందిన గుగులోత్ భీమా నాయక్ – సునీత కుమార్తె స్వాతి – నవీన్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన దన్నసారి గ్రామం మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచిలు గూగుల్ మంగమ్మ రాములు,శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుగులోతు యాకూబ్, ఇస్లాత్ వెంకన్న, బాదాద్ మంగీలాల్, ఖాతా ప్రభాకర్ వార్డ్ నెంబర్ నరేష్,యూత్ కాంగ్రెస్, కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

## అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో ఖమ్మం ఎంపీకి చోటు

•భారత్--స్విట్జర్లాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యుడిగా రఘురాం రెడ్డి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం : పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డికి అంతర్జాతీయ పార్లమెంటరీ స్థాయిలో కీలక బాధ్యత దక్కింది. భారత్--స్విట్జర్లాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్షిప్ గ్రూప్ సభ్యుడిగా లోక్‌సభ స్పీకర్ నామినేట్ చేశారు. ప్రస్తుత 18వ లోక్‌సభ కాలానికి సంబంధించి భారత్ స్విట్జర్లాండ్ దేశాల మధ్య పార్లమెంటరీ స్నేహ సంబంధాలను బలోపేతం చేసే లక్ష్యంతో ఈ ఫ్రెండ్షిప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు లోక్‌సభ సెక్రటేరియట్ వెల్లడించింది. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ కాన్ఫరెన్స్ నుంచి ఎంపీ రఘురాం రెడ్డికి అధికారికంగా సమాచారం పంపించారు. ఈ గ్రూప్ ద్వారా రెండు దేశాల పార్లమెంటరీ సభ్యుల మధ్య పరస్పర సహకారం, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.కీలక బాధ్యత పట్ల పలువురి హర్షం..ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డికి ఈ అంతర్జాతీయ పార్లమెంటరీ గ్రూప్‌లో సభ్యత్వం లభించడం పట్ల ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థిని ప్రతిభకు ఘన సన్మానం



**కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి.14, తరంగాలు:** మహబూబాబాద్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి 'బాలవక్త' పోటీలలో ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినిని పాఠశాలలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం మహబూబాబాద్‌లో శ్రీ వీరభద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన బాలవక్త పోటీలలో కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని గోవిందు శ్రీవిద్య డిజిటల్ విద్య వరమా, శాపమా అనే అంశంపై ప్రసంగించి ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు కీర్తి తీసుకువచ్చింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు వేదికలపై తమ ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని తెలిపారు. శ్రీవిద్య సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థినికి ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ కుల ప్రజాప్రతినిధుల సన్మానమహోత్సవం



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మార్చి.14, తరంగాలు:** మహబూబాబాద్ లో గౌడయువజనసంఘం ఆద్వర్యంలో గౌడయువజనసంఘం వ్యవస్థాపకఅధ్యక్షుడు గునిగంటి కమలాకర్ అధ్యక్షతన జరిగిన ఈ..సన్మానోత్సవంలో హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అతిథి గా హాజరైన ప్రముఖ గాయకుడు మానుకోట ప్రసాద్ ఆలపించిన గీతాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.మహబూబాబాద్ జిల్లా లోని పలు గౌడసంఘాల బాద్యులు, గౌడప్రముఖులు, ప్రజాప్రతినిధులు, గౌడయువజనసంఘం జిల్లా బాధ్యులు ఈ.. కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకోవాలి

•కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్



**కల్వకుర్తి. మార్చి 14. తరంగాలు ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపల్ అధికారులు నాయకులు ఈద్గాల సందర్శనకులమతాలకతీతంగా ప్రతిఒక్కరు ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ పండుగను జరుపుకోవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ కోరారు.రంజాన్ పండుగ రోజున ముస్లీం సోదరులకు నమాజ్ చేసుకోవడానికి ఏర్పాటు చేయవలసిన సౌకర్యాల కోసం శనివారం కల్వకుర్తి మున్సిపాలిటీలోని రెండు ఈద్గాలను మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు మస్జిద్ కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్,వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,లు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఈద్గాలలో ముస్లీం సోదరులకు ఇబ్బందులు తలెత్తకుండా రంజాన్ పండుగా నమాజ్ చేయడానికి మున్సిపాలిటీ తరుపున అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్‌రెడ్డి,నాయకులుమక్బూల్,గణేష్,సోఫీ,చిత్తారి శ్రీనివాసులు ,పాండు యాదవ్ ,గౌస్,మన్సూర్,ఖయ్యూం, మాసం,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- మొదటి రోజు పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రకాష్ నగర్ రోడ్ లోని మౌంట్ ఫోర్ట్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రాలలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగు నీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు. పరీక్ష గదుల్లో వెలుతురు, త్రాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని దైర్యం చెప్పారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, బాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.శనివారం జిల్లాలో జరిగిన పదవ తరగతి పరీక్షకు 99.88 శాతం విద్యార్థులు హాజరు కావడం జరిగిందని, 16 వేల 962 విద్యార్థులకు గాను మొత్తం 16 వేల 941 మంది విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో సంబంధిత అధికారులు వెంట ఉన్నారు.

# శ్రీ పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలు సంతోషంగా ఉండాలి

## రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్





**కల్వకుర్తి.మార్చి 14 తరంగాలు ప్రతినిధి**
మాడుగుల మండల కేంద్రంలో పోచమ్మ తల్లి జాతర లో ప్రత్యేకపూజలునిర్వహించారు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి మాజీ సింగల్ విండో చైర్మన్ వెంకటేశ్వర రావు అవురిపల్లి సర్పంచ్ పోచయ్య మాడ్గుల మాజీ సర్పంచ్ అంబాల జంగయ్య కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె పవన్ కుమార్ రెడ్డి డాక్టర్ అఖిల్ నల్లచెరువు మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి యాదయ్య పాలకూర రాజు గౌడ్ సింగల్ విండో డైరెక్టర్ రాజ వర్ధన్ రెడ్డి బ్రాహ్మణపల్లి సర్పంచ్ తిరుపతయ్య ఫిరోజ్ నగర్ ఉప సర్పంచ్ వెంకటయ్య.మాజీ ఎంపీటీసీ లాలయ్య గౌడ్. అజిలాపూర్ సర్పంచ్ రమేష్.విజయ భాస్కరరావు.వంశీ తరుణ్. అశోక్.చెన్నకేశవులు. మాడుగుల మండల బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదు

•జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి, మార్చి 14,**తరంగాలు :జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల సరఫరా విషయంలో ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ స్పష్టతనిచ్చిందని పేర్కొన్నారు.కొంతమంది వినియోగదారులు సిలిండర్ల కొరత వచ్చే అవకాశం ఉందని భావించి ముందుగానే ఎల్పీజీ సిలిండర్లు బుక్ చేసుకోవాలని అనుకుంటున్నారని తెలిపారు. అయితే ఇది కేవలం అపోహ మాత్రమేనని చెప్పారు.గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ల సరఫరా సాధారణంగా సగటున 2.5 రోజులలోపే జరుగుతోందని తెలిపారు. అందువల్ల వినియోగదారులు భయపడాల్సిన అవసరం లేదని, ముందుగానే బుకింగ్ చేయడం లేదా సిలిండర్లను నిల్వ ఉంచడం అవసరం లేదని సూచించారు.ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా సాధారణ విధానంలోనే ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,మార్చి 14,తరంగాలు** :జిల్లాలో పదవ తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని తెలుసుకొని, పరీక్షా కేంద్రంలో కల్పించిన కనీస మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు నియమించిన సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను లోపలికి అనుమతించవద్దని స్పష్టం చేశారు. చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది, వైద్య శిబిర సిబ్బందితో సహా ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి మాత్రమే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు.పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల సందర్భంగా కలెక్టర్ వెంట చీఫ్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం





• జనసేన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బర్ల శివ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 14,తరంగాలు**: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జనసేన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బర్ల శివ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణతో పాటు వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన నుంచి ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల నాయకులు కొత్తూరు అంజి, తుల శ్రావణ్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే పర్వతగిరి మండల నాయకులు సంపత్, శివ వందిత్, ఆనంద్ హాజరయ్యారు. జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వినతికి కేంద్రం స్పందన


•ధాన్యం రవాణాకు రైల్వే రేక్స్ కేటాయింపు



**న్యూఢిల్లీ, మార్చి 14,తరంగాలు** : తెలంగాణలో ధాన్యం (ప్యాడి), పత్తి రవాణాకు అవసరమైన "రైల్వే రేక్స్"ను సమృద్ధిగా కేటాయించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టు వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యకు లేఖ ద్వారా "రైల్వే రేక్స్"ను సమృద్ధిగా కేటాయిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభలో రూల్ 377 కింద 2025 డిసెంబర్ 9న వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రస్తావించిన అంశానికి స్పందిస్తూ మార్చి 6న మంత్రి లేఖ రాశారు. తెలంగాణలో ధాన్యం, పత్తి వంటి వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు అదనపు "రైల్వే రేక్స్" అందించాలని ఎంపీ డా. కడియం కావ్య కోరారు. ఈ నేపథ్యంలో మంత్రి స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలు, భారత ఆహార సంస్థ సమర్పించే అవసరాల ఆధారంగా ఆహార ధాన్యాలు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు రేకులు కేటాయిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ అవసరాలు, రైల్వే బోగీల లభ్యత, రైల్వే మార్గాల సామర్థ్యం, నిర్వహణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని కేటాయింపులు జరుగుతాయని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2026 జనవరి వరకు తెలంగాణలో భారత ఆహార సంస్థ ద్వారా సుమారు 3.59 మిలియన్ టన్నుల ధాన్యం (సుమారు 1,329 రైల్వే రేకులు) లోడింగ్ జరిగినట్లు మంత్రి తెలిపారు. ధాన్యం సహా ఆహార ధాన్యాల రవాణా నిరంతరంగా సాగేందుకు రోజువారీగా "రైల్వే రేక్స్" అందిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు భారతీయ రైల్వేలు కట్టుబడి ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల పంటల రవాణా సులభతరం కావడానికి ఈ చర్యలు ఎంతగానో ఉపయోగపడతాయని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.

# బ్లాక్ హెడ్స్ సమస్య ఉన్నవారు ఈ సహజసిద్ధమైన చిట్కాలను పాటించాలి

చాలా మంది ఎదుర్కొనే వివిధ రకాల చర్మ సమస్యల్లో బ్లాక్‌హెడ్స్ కూడా ఒకటి. ఇది చాలా సాధారణమైన చర్మ సమస్య అని చెప్పవచ్చు. ఆయిల్ చర్మం ఉన్న వారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. సాధారణంగా ముక్కు, గడ్డం, నుదురు ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. చర్మపు రంధ్రాలు అధిక ఆయిల్, మృత కణాలు, ధూళితో మూసుకుపోయినప్పుడు బ్లాక్‌హెడ్స్ ఏర్పడతాయి. వైట్‌హెడ్స్‌లా కాకుండా బ్లాక్‌హెడ్స్ చర్మం పైభాగంలో ఓపెన్‌గా ఉంటాయి. రంధ్రాల్లో చిక్కుకున్న పదార్థం గాలిలోని ఆక్సిజన్‌తో ప్రతిచర్యకు లోనై నలుపు రంగులోకి మారుతుంది. ఈ పరిస్థితిని వైద్యపరంగా ొాెఅవ అని అంటారు. తీవ్రమైన బ్లాక్‌హెడ్స్ తో బాధపడే వారు తప్పకుండా చర్మ వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది. అయితే కొన్ని సహజ చిట్కాలను ఉపయోగించి కూడా బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. బ్లాక్‌హెడ్స్ ను తగ్గించే కొన్ని సహజ చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.



### తేనె, నిమ్మరసం మాస్క్

తేనె, నిమ్మకాయ మాస్క్ ను ఉపయోగించి బ్లాక్ హెడ్స్ ను తొలగించుకోవచ్చు. తేనెలో సహజ యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. నిమ్మకాయలో మృదువైన ఎక్స్‌ఫోలియేటింగ్ ఆమ్లాలు ఉంటాయి. ఇవి మృత చర్మ కణాలను తొలగించడంలో సహాయపడతాయి. ఈ మాస్క్ ను తయారు చేసుకోవడానికి ఒక టీ స్పూన్ తేనెలో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో సున్నితంగా రాయాలి. దీనిని 10-15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. ఈ మాస్క్ చర్మ రంధ్రాలను శుభ్రపరచి ఆయిల్ పేరుకుపోవడాన్ని తగ్గిస్తుంది. అయితే సెన్సిటివ్ స్కిన్ ఉన్నవారు నిమ్మరసాన్ని జాగ్రత్తగా ఉపయోగించాలి. అలాగే ముఖానికి ఆవిరి పట్టడం ద్వారా రంధ్రాల్లో చిక్కుకున్న మలినాలను తొలగిపోతాయి. నీటిని మరిగించి, ముఖానికి సురక్షిత దూరంలో 5 నుంచి 10 నిమిషాలు ఆవిరి తగిలేలా ఉండాలి. వేడి వల్ల చర్మం మృదువుగా మారి రంధ్రాలు తెరుచుకుంటాయి. తర్వాత మృదువుగా ముఖం శుభ్రం చేసుకోవడం వల్ల బ్లాక్‌హెడ్స్ తొలగిపోతాయి. అయితే ఎక్కువసార్లు స్టీమ్ చేయడం చర్మానికి ఇబ్బంది కలగవచ్చు.

### బేకింగ్ సోడా

అలాగే బేకింగ్ సోడాను ఉపయోగించి కూడా బ్లాక్‌హెడ్స్ ను తొలగించుకోవచ్చు. కొద్దిగా బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్‌లా తయారు చేయాలి. ఈ పేస్ట్ ను బ్లాక్‌హెడ్స్ ఉన్న ప్రాంతాల్లో రాసి మృదువుగా ఒక నిమిషం పాటు మసాజ్ చేసి, తర్వాత నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ ను నుండి ఉపశమనం కలుగుతుంది. బేకింగ్ సోడా కొంచెం గరుకుగా ఉండే అవకాశం ఉంది కాబట్టి ఎక్కువగా ఉపయోగించకూడదు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలి





- పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం
- హనుమకొండలో పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి,14 మార్చి,తరంగాలు** :పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రారంభమైన నేపథ్యంలో హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆకస్మికంగా తనిఖీ చేశారు.హనుమకొండ లష్కర్ బజార్లోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హై స్కూల్ మరియు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారనే వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు కల్పించిన తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన పరిసరాలు, టాయిలెట్ వసతులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును కూడా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీల సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ని కలిసిన డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి,మార్చి 14,తరంగాలు** :బీజేపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ని రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ కలిసి ధన్యవాదములు తెలియజేశారు.వారి వెంట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ , రాష్ట్ర కిషన్ మోర్చా అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్యా పాల్గొన్నారు.

## రాత్రి పూట తినే సమయాన్ని కాస్త మారిస్తే చాలు ఎంతో మేలు జరుగుతుంది వెల్లడించిన సైంటిస్టులు



రక్తపోటు, రక్తంలో అధిక చక్కెర స్థాయిలు ప్రస్తుతం చాలా సాధారణ సమస్యలుగా మారాయి. ప్రకారం, 2024 నాటికి ప్రపంచవ్యాప్తంగా 30-79 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న సుమారు 1.4 బిలియన్ మంది హైపర్టెన్షన్ తో బాధపడుతున్నారని వెల్లడైంది. అలాగే 2022లో దాదాపు 830 మిలియన్ మంది డయాబెటిస్ తో జీవిస్తున్నారని తేలింది. కాబట్టి ఈ రెండు సమస్యలను నియంత్రించడానికి సరైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ఇటీవల చేపట్టిన ఓ కొత్త అధ్యయనం ప్రకారం, నిద్రకు కనీసం మూడు గంటల ముందు తినడం ఆపితే రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగుపడే అవకాశం ఉంది. ఈ అధ్యయనం పరిశోధకులు నిర్వహించి, అనే జర్నల్లో ప్రచురించారు.

### కేవలం తినే సమయాన్ని మారిస్తే చాలు

శరీరం సర్కేడియన్ రిథమ్ అనే సహజ జీవ గడియారాన్ని అనుసరిస్తుంది. ఇది నిద్ర, మెటబాలిజం, గుండె పనితీరు, హార్మోన్ విడుదల వంటి ప్రక్రియలను నియంత్రిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల ఈ వ్యవస్థ దెబ్బతింటుంది. ఎందుకంటే ఆ సమయంలో శరీరం విశ్రాంతి తీసుకుని మరమ్మత్తు పనులు చేయాలి. కానీ తినడం వల్ల జీర్ణక్రియ కొనసాగుతుంది. దీంతో రక్తపోటు పెరగడం, రక్తంలో చక్కెర నియంత్రణ తగ్గడం జరుగుతుంది. ఈ అధ్యయనంలో పాల్గొన్నవారిని నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపమని, లైట్లు తగ్గించాలని, రాత్రి 13 నుంచి 16 గంటల వరకు ఉపవాసం ఉండేలా సూచించారు. కేలరీలు తగ్గించకుండా కేవలం తినే సమయాన్ని మార్చడం ద్వారా గుండె, మెటబాలిక్ ఆరోగ్యం మెరుగుపడుతుందని పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా మధ్య వయస్సు, వృద్ధులలో ఇది ఎక్కువ ప్రయోజనం చూపించింది. శరీరంలోని సహజ నిద్ర-జాగరణ రిథమ్కు అనుగుణంగా ఉపవాస సమయాన్ని అమలు చేస్తే గుండె, మెటబాలిజం, నిద్ర మధ్య సమన్వయం మెరుగుపడి గుండె ఆరోగ్యం కూడా రక్షించబడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

### రక్తపోటు, హార్ట్ రేట్లలో మెరుగుదల

ఈ పరిశోధనలో 36 నుంచి 75 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అధిక బరువు లేదా ఊబకాయం ఉన్న 39 మంది పెద్దలను పాల్గొనేలా చేశారు. వీరికి డయాబెటిస్, గుండె సంబంధిత సమస్యల ప్రమాదం కూడా ఉంది. వీరిని రెండు గ్రూపులుగా విభజించి ఈ పరిశోధనలు చేశారు. ఒక గ్రూపు వారిని రాత్రి 13-16 గంటలు ఉపవాసం ఉండేలా, మరో గ్రూపు వారిని 11-13 గంటలు ఉపవాసం ఉండేలా చూశారు. రెండు గ్రూపుల వారూ నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపి, లైట్లు తగ్గించమని సూచించారు. ఈ పరిశోధనల ప్రకారం వారిలో రాత్రి సమయంలో రక్తపోటు 3.5% వరకు తగ్గింది. అలాగే రాత్రి సమయంలో హార్ట్ రేట్ 5% వరకు తగ్గింది. తద్వారా ఇది గుండెపై ఒత్తిడిని కూడా తగ్గించింది. వీటితో పాటు పరిశోధనల్లో పాల్గొన్న వారిలో రక్తంలో చక్కెర నియంత్రణ మెరుగుపడింది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరిగింది. రాత్రి సమయంలో కార్టిసాల్ హార్మోన్ తగ్గి మెటబాలిజం సమతుల్యం అయ్యింది.

### రాత్రిపూట తేలికైన ఆహారం తినాలి

పరిశోధకుల ప్రకారం, నిద్రకు అనుగుణంగా ఉపవాస సమయాన్ని పెంచడం అనేది గుండె, మెటబాలిక్ ఆరోగ్యాన్ని మెరుగుపరచే సులభమైన జీవనశైలి మార్పుగా ఉపయోగపడుతుంది. ఇక ఈ అధ్యయనంలో 39 మంది మాత్రమే పాల్గొన్నారు. ఇది 7.5 వారాల పాటు మాత్రమే కొనసాగింది. పాల్గొన్నవారిలో ఎక్కువమంది మహిళలే ఉన్నారు. అందువల్ల మరింత పెద్ద స్థాయి పరిశోధనలు అవసరం. అలాగే షిఫ్ట్లో పనిచేసేవారు లేదా తినే అలవాట్ల సమస్యలున్నవారికి ఈ పద్ధతి సరిపోకపోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇక 3 గంటల నియమాన్ని పాటించే విధానాన్ని కూడా నిపుణులు తెలియజేస్తున్నారు. రాత్రి 10 గంటలకు నిద్రపోతే, సాయంత్రం 7 గంటలలోపే భోజనాన్ని తీసుకోవడం పూర్తి చేయాలి. తేలికైన ఆహారం తీసుకోవడం మంచిది. పప్పు, పనీర్ కూర, గ్రిల్ చేసిన చికెన్, సలాడ్ వంటి ఆహారాన్ని తీసుకోవాలి. నిద్రకు మూడు గంటల ముందు నుండే లైట్ల వెలుతురు తగ్గించాలి. మొబైల్, స్క్రీన్ ఉపయోగం తగ్గించాలి. గోరువెచ్చని నీరు లేదా హెర్బల్ టీ వంటి వాటిని తాగడం మంచిది.అలాగే వీకెండ్స్లో కూడా అదే నిద్ర సమయాన్ని పాటించాలి. బయటకు వెళితే ముందుగానే భోజనం చేయడం లేదా తేలికైన స్నాక్స్, గింజలు వంటి వాటిని తీసుకెళ్లడం చేయాలి. నిద్రకు మూడు గంటల ముందు తినడం ఆపడం వంటి చిన్న అలవాటు మార్పు కూడా రక్తపోటు, రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుందని, ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉపయోగపడే సులభమైన జీవనశైలి మార్పుగా భావించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా ఎదగాలి





- ఆర్థికంగా వారి సొంతకాళ్లపై వారు నిలబడాలి
- మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తాం
- మహిళా సంఘాలుగా ఏర్పడితే ప్రభుత్వం ద్వారా రుణాలు ఇస్తాం
- -రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

**నల్గొండ ఆర్సీ , మార్చి 14,తరంగాలు :** మహిళలను పురుషులతో సమానంగా, ఆర్థికంగా ఎదిగేలా చురుకుగా తయారు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు .శనివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ సంస్థలో కుట్టు మిషన్ల ద్వారా శిక్షణ పొందిన 116 మంది మహిళలకు కుట్టు మిషన్లను,సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు ఎవరు ఖాళీగా ఉండవద్దని, పట్టుదలతో ఏదో ఒక కోర్సులో శిక్షణ పొంది స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సెట్విన్ శిక్షణ సంస్థ ను రాష్ట్రంలోనే నంబర్ వన్ సంస్థగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సంస్థ ద్వారా ఇప్పటివరకు 27 కోర్సులలో 1250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, శిక్షణ పొందిన మహిళలు సంఘాలుగా ఏర్పాటయితే వారు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం ద్వారా రుణాలు ఇప్పిస్తామని, అలాగే స్కూలు విద్యార్థుల యూనిఫాం కుట్టే పనిని సంఘాలకే అప్పచెబుతామని మంత్రి తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం వద్ద న్యాక్ శిక్షణ సంస్థ ఏర్పాటు చేసి దాని ద్వారా కూడా శిక్షణ ఇస్తున్నామని, 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో ఉందని, అలాగే నూతన కలెక్టరేట్ కూడా నిర్మాణంలో ఉందని, ఇవన్నీ పూర్తయితే ఎలక్ట్రిషన్, ప్లంబర్ తదితర కోర్సులలో శిక్షణ పొందిన వారికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు దొరుకుతాయని అన్నారు. అలాగే కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ప్రభుత్వ పాఠశాలలో ఇన్స్ట్రక్టర్లుగా నియమిస్తామని మంత్రి వెల్లడించారు. నల్గొండ సెట్ విన్ ద్వారా ఇంకా మరిన్ని కోర్సులను ఏర్పాటు చేయాలని, అందరికీ పని చూయించాలని, మహిళలు ఎప్పుడు చురుకుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పిల్లల చదువు, అభివృద్ధికి మహిళలు ,పురుషులు కలిసి పని చేస్తేనే సాధ్యమవుతుందని అన్నారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ త్వరలోనే మూసి ప్రక్షాళన చేపట్టనున్నామని, మూసి వల్ల భూగర్భ జలాలు కలుషితమై నల్గొండ జిల్లాలోని 30 లక్షల మంది ప్రజలు బాధపడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొదటి దశలో 21 కిలోమీటర్లు, రెండవ దశలో మరో 21 కిలోమీటర్లు మూసి ప్రక్షాళనకు టెండర్లు పిలువైన ఉన్నదని , ప్రభుత్వం చేపట్టిన ఈ మంచి కార్యక్రమానికి ప్రతిపక్షాలు ఎవరు అడ్డుపడవద్దని కోరారు .డిండి ప్రాజెక్టు పై మంత్రి మాట్లాడుతూ గతంలో చెప్పిన ప్రకారం డిండి ప్రాజెక్టు టెండర్లు పిలిచి వెంటనే పనులు ప్రారంభించాలని రాష్ట్ర నీతిపారుదల శాఖ మంత్రి కి ముఖ్యమంత్రి ఆదేశించిన విషయాన్ని గుర్తు చేశారు. సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ నాయిపుణ్యభివృద్ధి ద్వారా స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో గతంలో కేవలం జంట నగరాలకు మాత్రమే పరిమితమైన సెట్విన్ ను జిల్లాలకు విస్తరించడం జరిగిందని, ప్రతి సంవత్సరం 25,000 మందికి శిక్షణ ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఇంట్లో ఖాళీగా ఉండకుండా ఏదో ఒక కోర్సులో శిక్షణ పొందాలని, సెట్విన్ ద్వారా ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధి చూసుకోవాలని, స్వయం సహాయక మహిళా సంఘాలలో సభ్యులు గారు చేరితే బ్యాంకు నుండి రుణాలు ఇప్పిస్తామని, 10 నుండి 15 మంది ముందుకు వస్తే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కింద సహకారం అందిస్తామని, ప్రభుత్వం ద్వారా యూనిఫార్మ్ కుట్టించే అవకాశం తో పాటు, ఇతర ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు. రాబోయే కాలంలో ఈవి వాహనాలు ,ఆటో ట్రాలీలకు మంచి డిమాండ్ ఉందని, ఇలాంటివన్నీ నేర్చుకోవాలని, నేర్చుకున్న శిక్షణను వదిలివేయకుండా ఉద్యోగాలు చూసుకోవాలని తెలిపారు. సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆఫీస్ ఖాన్, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కుట్టుమిషన్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, సెట్విన్ ప్రిన్సిపల్ రేణుక, తదితరులు పాల్గొన్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం, 15 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## బాధిత కుటుంబనికి అండగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 14,తరంగాలు** :బాధిత కుటుంబనికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పోగులకొండ మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డిబాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి SRR ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి, చందు లక్ష్మన్‌లి పార్టీ ముఖ్య నాయకులు కంది ప్రభాకర్, రాజిరెడ్డి, రెంటల రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, మార్చి 14,తరంగాలు** :నూతన వధువరులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామం నాను తండా లో వార్డ్ నెంబర్ బానోత్ దేవనాయక్ కూతురు పావని – విజయ్ కుమార్ వివాహ వేడుకలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గిఫ్ట్ ప్యాక్ ను నూతన దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, పెరటి యాదవ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు గొల్లపల్లి రమేష్, కిషన్, రాజు, బాపురెడ్డి, గొనె శ్రీను, దింతురి కుమార్,లి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల పోస్టర్ విడుదల

- క్రీడలపై ఆసక్తి కలిగిన బాలబాలికలు మండల,జిల్లా స్థాయిలో నిర్వహించే శారీరక పరీక్షల్లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,14 మార్చి,తరంగాలు :**
జిల్లా కలెక్టర్ చాంబర్లో శనివారం హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాల కోసం విడుదల చేసిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గణేష్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడలపై ఆసక్తి కలిగిన బాలబాలికలు మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే శారీరక పరీక్షల్లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వరంగల్ జిల్లా నుండి అత్యధిక మంది విద్యార్థులు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.మండల స్థాయిలో శారీరక పరీక్షలు ఈ నెల 13 నుండి 17 వరకు, జిల్లా స్థాయిలో మార్చి 28 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించబడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు 01 సెప్టెంబర్ 2017 నుండి 31 ఆగస్టు 2018 మధ్య జన్మించినవారు అయి ఉండాలని పేర్కొన్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రాంరెడ్డి, డిఎఓ అనురాధ, డీసీఓ నీరజ, డివైడబ్లుఓ అనిల్, ఆర్టీవోలు సుమ, ఉమారాణి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా వీవైశ్య ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**హైదరాబాద్, మార్చి 14(తరంగాలు ):** వ్యాపారమే కాదు సేవ కూడా మా దినచర్యలో భాగమే అన్న సంకల్పంతో ముందుకు సాగుతున్న వీవైశ్య కౌండిన్య సభ్యులు తమ సేవాభావాన్ని మరోసారి చాటుకున్నారు. హైదరాబాద్‌లో వీవైశ్య కౌండిన్య బిజినెస్ గ్రూప్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.గ్రూప్ అధ్యక్షుడు కండె నిశాంక్ ఆధ్వర్యంలో ఉదయం కర్మన్‌ఘాట్ ప్రాంతంలోని వావ్ కిడ్స్ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది విద్యార్థులకు ప్రాథమిక దంత పరీక్షలు నిర్వహించి, వారికి టూత్‌పేస్ట్‌లు మరియు ఇతర దంత సంరక్షణ సామగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థుల్లో దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పరిశు భ్రతపై వైద్యులు సూచనలు చేశారు.అనంతరం సభ్యులు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న రోగులు మరియు వారి వెంట ఉన్న బంధువులకు పండ్లు, బిస్కెట్లు, శీతల పానీయాలు వంటి అవసరమైన సామగ్రిని అందజేశారు. ఈ సేవా కార్యక్రమాలు సమాజం పట్ల తమ బాధ్యతను ప్రతిబింబిస్తున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. కండె నిశాంక్, ఊరే శ్రీనివాస్, విజయ్ కుమార్, అభిషేక్, సందీప్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవే అసలైన వ్యాపార ధర్మమని వీవైశ్య కౌండిన్య సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చెత్త కుప్పల నుంచి కళాత్మక నిర్మాణాలు





- హనుమకొండలో 'వేస్ట్ టు ఆర్ట్' కార్యక్రమం
- జీవీ పాయింట్ వద్ద చెత్త ప్రదేశం అందంగా మార్పు
- పునర్వినియోగ పదార్థాలతో కళాత్మక నిర్మాణాలు
- శుభ్రతతో పాటు పచ్చదనానికి ప్రాధాన్యం

**హనుమకొండ, మార్చి 14 ( తరంగాలు ప్రతినిధి):** హనుమకొండ నగరంలో చెత్త కుప్పలుగా మారిన ప్రదేశాలను అందమైన కళాత్మక నిర్మాణాలుగా మార్చే 'వేస్ట్ టు ఆర్ట్' కార్యక్రమాన్ని నగర పాలక సంస్థలు చేపట్టాయి. ఇందులో భాగంగా హనుమకొండలోని జీవీ పాయింట్ వద్ద గతంలో చెత్త పడేసే ప్రదేశాన్ని పునర్వినియోగ పదార్థాలతో ఆకర్షణీయమైన కళాత్మక నిర్మాణాలుగా తీర్చిదిద్దుతున్నారు. ఈ చర్య నగరాన్ని శు భ్రంగా ఉంచడమే కాకుండా ప్రజల్లో పర్యావరణంపై అవగాహన పెంచే ప్రయత్నంగా భావిస్తున్నారు. ప్లాస్టిక్, ఇనుము, పాత వస్తువులు వంటి వ్యర్థ పదార్థాలను వినియోగించి వివిధ కళాకృతులను రూపొందిస్తున్నారు. ఈ విధంగా వ్యర్థాలను పునర్వినియోగం చేయడం ద్వారా పర్యావరణానికి మేలు కలుగుతుందని అధికారులు తెలిపారు. చెత్తగా భావించే పదార్థాలను సృజనాత్మక కళాఖండాలుగా మార్చడం ద్వారా ప్రజలకు సందేశం ఇవ్వడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. హనుమకొండలోని జీవీ పాయింట్‌తో పాటు నగరంలోని ఇతర ముఖ్య కూడళ్లలో కూడా ఇలాంటి 'వేస్ట్ టు ఆర్ట్' ప్రాజెక్టులను చేపడుతున్నారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దడం, ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించడం మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రోత్సాహం ఇవ్వడం ఈ కార్యక్రమం లక్ష్యంగా ఉంది. ఈ చర్యలతో నగరంలో శుభ్రతను పెంపొందించడమే కాకుండా పచ్చదనాన్ని కూడా ప్రోత్సహిస్తున్నామని అధికారులు తెలిపారు. పరిశు భ్రమైన, పచ్చదనంతో కూడిన నగరంగా హనుమకొండను అభివృద్ధి చేయడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

## ఘనంగా జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి జన్మదిన వేడుకలు



- శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

**హన్మకొండ ప్రతినిధి, మార్చి 14,తరంగాలు :** హన్మకొండ జిల్లా జేబీఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.శనివారం హన్మకొండ జిల్లా జేబీఎం ఛైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట నియోజక వర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి కి శాలువా కప్పి సత్కరించి, స్వీట్లు తినిపించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఆయనకు మంచి ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

• వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించిన తపస్ హనుమకొండ జిల్లా శాఖ



**హన్మకొండ ప్రతినిధి, మార్చి 14,తరంగాలు** :ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి తపస్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సి రిపోర్టర్ వెంటనే తెప్పించి ఉద్యోగు ఉపాధ్యాయులు వేతనం చేయాలని, పెండింగ్ డి ఎ లు ప్రకటించాలని, ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన్ పెండింగ్ బిల్స్ చెల్లించాలని పై మూడు అంశాలు బయలుదేరానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కారం చేయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేస్తూ పై విషయాన్ని మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాలైనా పిఆర్సి అమలు పెండింగ్ డీఏలతో పాటు మరియు ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్లకు తీవ్రంగా జరుగుతున్న పెండింగ్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉంది అన్నారు.తెలంగాణ ప్రభుత్వము ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ వీటి కోసం ఎదురుచూస్తున్నారన్నారు.తెలంగాణలో ఐదు డి.ఎ లు పెండింగ్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి డి ఎ ను విడుదల చేసే పద్ధతిని అనుసరిస్తుంది. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు వేచి ఉండాల్సిన వస్తుందన్నారు.వేతన సవరణ కమిషన్ పిఆర్సి పై ప్రభుత్వము మౌనంగా ఉండటం పట్ల నిరాశతో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షనర్స్ ఉన్నారన్నారు. కొత్త పిఆర్సి ని జూలై 1 2023 నుండి అమలు చేయాల్సి ఉంది. పి.ఆర్సి కమిటీ తన నివేదికను సమర్పించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వము దానిపై చర్య తీసుకోవడానికి సుముఖత చూపకపోవడంతో జాప్యము కొనసాగుతుందన్నారు. పెండింగ్లో ఉన్న డి. ఎ లు చెల్లింపులు మరియు మెరుగైన ఫిట్మెంట్ కోసం అనేకమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడం జరుగుతుంది. ఆర్థిక బకాయిలు పెరగడంతో పరిస్థితి మరింత దిగజారింది. దాదాపు రూపాయలు 8000 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉండగా కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీము ఉద్యోగులకు రూపాయలు (2000) రెండు వేల కోట్లు కూడా పెండింగ్లో ఉన్నాయి. ఇలా పేర్కొనే పోవడం వలన ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షనర్స్ కు రావలసిన అన్ని రకాల బిల్లు కూడా రాకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదవి విరమణ ప్రయోజనాల జాప్యంతో నిరాశ చెందిన ఉద్యోగులు ఇప్పుడు హైకోర్టును కూడా ఆశ్రయించే పరిస్థితి వచ్చింది. కావున పరిస్థితి అర్థం చేసుకొని తమరి ద్వారా ప్రభుత్వానికి అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావన చేయడం ద్వారా పిఆర్సి అమలు చేసే లా పెండింగ్ డీఏలు ఇప్పించేలా అన్ని రకాల పెండింగ్ బిల్లులు క్లియర్ చేసేలా ఒత్తిడి తేవాలని, ఆకునూరి మురళి విద్యారంగ సమస్యలు, విద్యా కమిషన్ పై నివేదించిన నివేదిక తప్పులు తడకగా ఉందని దాని సవరణకు కృషి చేయాలని, తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ పక్షాన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా తపస్ శాఖ అధ్యక్షులు బత్తిని వీరాస్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపగిరి శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మునికుంట్ల శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు మూల రామకృష్ణ, శ్రీరామ్ దయాకర్ పోలాడి సత్యనారాయణ గుజ్జుల రామచంద్రం, కీర్తి వంశీకృష్ణ, ఆర్థిక కార్యదర్శి నాగమల్ల బాబురావు, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రాంభూపాల్, శ్రీ వర్ధన్ రెడ్డి సాంబరాజు భాస్కర్ కుమార్ కె కె మూర్తి తపస్సు ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల పరిశుభ్రత లోపంపై కలెక్టర్ ఆగ్రహం





• గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**పర్వతగిరి, మార్చి 14,తరంగాలు** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద శనివారం పర్వతగిరి మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల నిర్వహణ తీరును పరిశీలించి కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, రికార్డు గది, భోజనశాల, వంటగది, స్టోర్ రూమ్‌లు మరియు పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. పరిశీలనలో తరగతి గదులు, వంటగది అపరిశుభ్రంగా ఉండడం, గమనించిన కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాల నిల్వ మరియు పరిశు భ్రతపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచిస్తూ, నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ సంధ్యారాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శారదలను సస్పెండ్ చేయడానికి ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత డీసీఓను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం వహించడం, విద్యార్థుల విద్యా కార్యకలాపాల పట్ల సరైన పర్యవేక్షణ లేకపోవడంపై కలెక్టర్ పీఓ అపర్ణ, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేవతిలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు అందించే ఔషధాల నిర్వహణలో బాధ్యత వహిస్తున్న బీజీఎన్‌ఎం (నర్సింగ్ సిబ్బంది)కు సరైన అవగాహన లేకపోవడం, విధుల్లో అలసత్వం ప్రదర్శించడం పట్ల కలెక్టర్ షో కాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పదవ తరగతి పరీక్షలను బాగా రాయాలని ప్రోత్సహించారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు విహారయాత్రకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించి విద్యార్థులు చేసిన ఫిర్యాదులను అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం, విద్యా పురోగతికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత తదితరులు ఉన్నారు.



## మాజీ డీజీపీ హెచ్ జే దొర పార్థివ దేహానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళి



**హైదరాబాద్, మార్చి 14తరంగాలు** :మాజీ డీజీపీ హెచ్ జే దొర అంతక్రియలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహా ప్రస్థానం నందు మాజీ డీజీపీ హెచ్ జే దొర అంతక్రియలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ నివాళులర్పించే కార్యక్రమంలో పోలీస్ ఉన్నతాధికారులు, ప్రముఖులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి బాధ అందరి బాధ కావాలి

• ఒకరి విజయం అందరి విజయం కావాలి
• అప్పుడే మన సమాజం బలపడుతుంది, అభివృద్ధి చెందుతుంది
• కవయిత్రి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి

**భువనగిరి, మార్చి 14,తరంగాలు** :యాదగిరిగుట్ట లో రెడ్డి సంక్షేమ సంఘం పంక్షన్ హాల్ లో తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. తెలంగాణకు చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు రాం ప్రసాద్ రావుకి, స్టేజీపై ఉన్న పెద్దలందరికీ,ఈ సభకు విచ్చేసిన సంఘ సభ్యులందరికీపేరు పేరున నా హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ నా పేరు మంజుల పత్తిపాటి.నేను గతంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశాను. ముందుగా ఒక విషయం చెప్పుకోవాలి --- నేను ఒక కరణం ముద్దుబిడ్డను అని చెప్పుకోవడం నాకు గర్వకారణం, ఈ సమావేశంసాధారణ సమావేశం కాదు.ఇది మన చరిత్రను గుర్తు చేసే సమావేశం అని అన్నారు.
ఒకప్పుడు గ్రామ గుండెల్లో వెలుగులు వెలిగించిన చేతులు మనవి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టిన అడుగులు మనవి, న్యాయం చెప్పిన స్వరం మనది.కానీ ఈ రోజు పరిస్థితి ఏమిటి?గ్రామాల్లో మనకు ఉన్న పరపతి తగ్గిపోయింది.కొన్ని చోట్ల అవమానాలు కూడా ఎదుర్కొంటున్నాం అని అన్నారు. ఒకప్పుడు పులిలా జీవించిన మనం,ఇప్పుడు పిల్లిలా బ్రతుకుతున్న పరిస్థితి వచ్చింది.దానికి ప్రధాన కారణం ఏమిటంటే –మన మధ్య ఐక్యత లేకపోవడం.మనలో చాలా మందిలో ఒక భావన పెరిగింది "నేను లాభపడకపోయినా పర్వాలేదు,నా పక్కవాడు లాభపడకూడదు" అనే భావన.ఈ భావనతో మన సమాజం ముందుకు వెళ్లదు.ఒకరి బాధ అందరి బాధ కావాలి.ఒకరి విజయం అందరి విజయం కావాలి.అప్పుడే మన సమాజం బలపడుతుంది, అభివృద్ధి చెందుతుంది అని అన్నారు.



ఈ సమావేశం కేవలం మన కోసం కాదు.మన తర్వాతి తరం మనలాగే కష్టాలు పడకూడదనే సంకల్పంతో జరుగుతున్న సమావేశం అని నేను భావిస్తున్నాను.మనము విడిపోయితేమన చరిత్ర మసకబారుతుంది.మనము కలిస్తేమన చరిత్ర మళ్లీ ప్రకాశిస్తుంది.ఒక మహిళగా నేను చెప్పేది ఒక్కటే --- ఇంటిని నిలబెట్టేది మహిళ అయితే,మన సమాజాన్ని నిలబెట్టేది ఐక్యత.అందుకేమన చేతులు మళ్లీ కలవాలి.మన స్వరం మళ్లీ గర్జించాలి అని పిలుపునిచ్చారు. మన మధ్య దూరం పెరుగుతుందని, మన గౌరవం మెల్లగా తగ్గిపోతుందని గ్రహించినమన అందరి ప్రియమైన బంధువు, బండారు రాం ప్రసాద్ రావు ,ఈ సమావేశం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం.వారి కృషి వల్లనే ఈ రోజు మనం అందరంఒకే వేదికపై కలిసే అవకాశం వచ్చింది.అందుకు వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ నా మాటలను ఇక్కడ ముగిస్తున్నాను అని జై హిందూ! జై తెలంగాణ! అంటూ ముగించారు.ఈ కార్యక్రమంలో చకిలం అనిల్ కుమార్, చందుపట్ల వెంకటేశ్వర రావు, కరణం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఛాన్సలర్ లింగమూర్తి భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు



**హన్మకొండ ప్రతినిధి, మార్చి 14,తరంగాలు** :మాజీ వైస్ ఛాన్సలర్ లింగమూర్తి భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళులర్పించారు. హన్మకొండ కాకతీయ విశ్వ విద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ లింగమూర్తి అనారోగ్యంతో మరణించగా భీమారం లోని బ్యాంకు కాలనీలో వారి నివాసానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, కొంక హరిబాబు కాంగ్రెస్ చిర్ర రాము, చింత రమేష్, కేయూ వీసీ మెంబర్ చిర్ర రాజు, మాజీ ఎస్డీసీఎల్ డైరెక్టర్ దినేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు



జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
ఆదివారం15,మార్చి 2026
GENERAL NEWS


# జుట్టు ఆరోగ్యానికి ఈ చిట్కాలు పాటించండి

**సరైన తలస్నానం ఎంతో ముఖ్యం**
**పోషకాహారం తీసుకుంటే జుట్టు బలంగా**
**కెమికల్ ఉత్పత్తులు తగ్గిస్తే హెయిర్ ఫాల్ తగ్గుతుంది**

**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):** ఈ మధ్య కాలంలో మారుతున్న జీవనశైలి, కాలుష్యం, ఆహారపు అలవాట్లు వంటి కారణాలతో చాలా మంది జుట్టు రాలే సమస్యతో బాధపడుతున్నారు. అయితే కొన్ని సరైన జాగ్రత్తలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రోజువారీ అలవాట్లలో చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా జుట్టు రాలడం తగ్గించుకోవచ్చు. జుట్టు ఆరోగ్యంగా ఉండాలంటే తలస్నానం సరైన విధంగా చేయడం చాలా ముఖ్యం. జుట్టు రకాన్ని బట్టి వారానికి రెండు నుంచి నాలుగు సార్లు తలస్నానం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. జిడ్డు జుట్టు ఉన్నవారు వారానికి మూడు నుంచి నాలుగు సార్లు తలస్నానం చేయాలి. పొడి జుట్టు ఉన్నవారు మాత్రం వారానికి రెండు సార్లు తలస్నానం చేస్తే సరిపోతుంది. అతిగా షాంపూ వాడటం వల్ల జుట్టులోని సహజ తేమ తగ్గి జుట్టు బలహీనపడే అవకాశం ఉంటుంది. జుట్టు బలంగా పెరగాలంటే సరైన పోషకాహారం కూడా అవసరం. గుడ్లు, పప్పులు, పాల పదార్థాలు, ఆకుకూరలు, డ్రైఫ్రూట్స్ వంటి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల జుట్టుకు కావాల్సిన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. అలాగే వారానికి రెండు సార్లు కొబ్బరి నూనె లేదా ఇతర సహజ నూనెలతో తలకు మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి



జుట్టు వేర్లు బలపడతాయి. తడి జుట్టును బలంగా దువ్వడం కూడా జుట్టు రాలడానికి కారణమవుతుంది. కాబట్టి తడి జుట్టును ముందుగా చేతితో సర్దుకుని తరువాత పెద్ద దంతాల దువ్వెనతో నెమ్మదిగా దువ్వాలి. అలాగే హెయిర్ జెల్, స్ప్రే, స్ట్రెయిటెనింగ్ వంటి కెమికల్ ఉత్పత్తులను ఎక్కువగా వాడకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సరైన నిద్ర, ఒత్తిడి తగ్గించడం వంటి అలవాట్లు కూడా జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని వారు తెలిపారు.

# ప్రోటీన్ ఆహారం శరీరానికి ఎంత అవసరం?

**కండరాల బలానికి ప్రోటీన్ కీలకం**
**శక్తిని అందించే ముఖ్య పోషకం**
**రోజువారీ ఆహారంలో తప్పనిసరిగా చేర్చాలి**



**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):** మన శరీరానికి అవసరమైన ముఖ్య పోషకాలలో ప్రోటీన్ ఒకటి. కండరాల నిర్మాణం, శరీర కణాల పునరుద్ధరణ, శక్తి ఉత్పత్తి వంటి అనేక ముఖ్య ప్రక్రియలకు ప్రోటీన్ అవసరం. అందుకే రోజువారీ ఆహారంలో సరిపడా ప్రోటీన్ ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలలో గుడ్లు, చేపలు, మాంసం, పప్పులు, శనగలు, పెసర్లు, పాలు, పెరుగు వంటి పదార్థాలు ముఖ్యమైనవి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందించి కండరాలను బలంగా ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా పిల్లలు, యువకులు, క్రీడాకారులు ప్రోటీన్ ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ప్రోటీన్ ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. అలాగే జుట్టు, చర్మం, గోర్లు ఆరోగ్యంగా ఉండటానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ప్రోటీన్ ఆహారం సహాయపడుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ఇది కడుపు నిండిన భావనను ఎక్కువసేపు ఉంచి అతిగా తినకుండా నియంత్రిస్తుంది. కాబట్టి సమతుల ఆహారంలో భాగంగా ప్రతిరోజూ ప్రోటీన్ ఉన్న పదార్థాలను చేర్చుకోవడం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు.

## ముఖం అందంగా మెరవాలంటే
# ఈ చిట్కాలు పాటించండి

**సహజ పద్ధతులతో చర్మ సంరక్షణ**
**సరైన ఆహారం, నీరు ఎంతో అవసరం**
**రోజువారీ అలవాట్లు ముఖ కాంతిని పెంచుతాయి**
**ముఖ చర్మం శుభ్రంగా ఉండటం చాలా ముఖ్యం. రోజుకు కనీసం రెండు సార్లు ముఖాన్ని కడగడం మంచిది**
**ఎక్కువ కెమికల్ ఉన్న కాస్మెటిక్ ఉత్పత్తులను తగ్గించడం మంచిది**



**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ తమ ముఖం అందంగా, కాంతివంతంగా కనిపించాలని కోరుకుంటారు. అయితే కాలుష్యం, ఒత్తిడి, నిద్రలేమి, ఆహారపు అలవాట్లు వంటి కారణాల వల్ల చాలా మందిలో చర్మ సమస్యలు కనిపిస్తున్నాయి. ముఖం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉండాలంటే కొన్ని సరైన జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని నిపుణులు చెబుతున్నారు. సహజ పద్ధతులను పాటించడం ద్వారా చర్మాన్ని సులభంగా సంరక్షించుకోవచ్చని సూచిస్తున్నారు. ముఖ చర్మం శుభ్రంగా ఉండటం చాలా ముఖ్యం. రోజుకు కనీసం రెండు సార్లు ముఖాన్ని కడగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల చర్మంపై పేరుకుపోయే దుమ్ము, మలినాలు తొలగిపోతాయి. అలాగే వారానికి ఒకటి లేదా రెండు సార్లు స్క్రబ్ చేయడం వల్ల మృతకణాలు తొలగి చర్మం తాజాగా కనిపిస్తుంది. అలోవెరా జెల్, తేనె, పెరుగు వంటి సహజ పదార్థాలను ఉపయోగించడం వల్ల చర్మానికి తేమ అందుతుంది. ఆహారం కూడా చర్మ ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్ వంటి పోషకాహారం తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. ముఖ్యంగా విటమిన్ సి, విటమిన్ ఈ ఉన్న ఆహారాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోజుకు తగినంత నీరు తాగడం వల్ల శరీరం హైడ్రేట్‌గా ఉండి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖ చర్మాన్ని రక్షించుకోవడానికి సూర్యరశ్మి నుంచి జాగ్రత్తలు తీసుకోవడం కూడా అవసరం. బయటకు వెళ్లే ముందు సన్‌స్క్రీన్ ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఎక్కువ కెమికల్ ఉన్న కాస్మెటిక్ ఉత్పత్తులను తగ్గించడం మంచిదని చెబుతున్నారు. నిద్ర సరిపడా లేకపోతే కూడా చర్మం వెలుతురు కోల్పోతుంది. అందుకే రోజుకు కనీసం 7 నుండి 8 గంటల నిద్ర తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒత్తిడి కూడా చర్మ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యోగా, వ్యాయామం, నడక వంటి అలవాట్లు పాటించడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడి చర్మం సహజ కాంతిని పొందుతుంది. ఈ చిన్నచిన్న జాగ్రత్తలను పాటిస్తే ముఖం ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా ఉండటమే కాకుండా అనేక చర్మ సమస్యలను కూడా దూరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

## చేపలు తింటే ఆరోగ్యానికి
# ఎన్నో ప్రయోజనాలు

**గుండె ఆరోగ్యానికి మేలు**
**మెదడు పనితీరు మెరుగుదల**
**శరీరానికి అవసరమైన పోషకాలు**



**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):** చేపలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారంగా గుర్తించబడుతున్నాయి. చేపల్లో ప్రోటీన్, ఒమేగా--3 ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అందుకే వైద్య నిపుణులు వారానికి కనీసం రెండు సార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. చేపల్లో ఉండే ఒమేగా--3 ఫ్యాటీ ఆమ్లాలు గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దీంతో గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చేపలు మెదడు పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడతాయి. చేపల్లో ఉండే పోషకాలు జ్ఞాపకశక్తిని పెంచడంలో దోహదపడతాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు చేపలను ఆహారంలో చేర్చుకుంటే మెదడు ఆరోగ్యానికి ఉపయోగకరంగా ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు. చేపల్లో విటమిన్ డి, విటమిన్ బి12, అయోడిన్ వంటి ముఖ్యమైన పోషకాలు కూడా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించడంలో, ఎముకలు బలంగా ఉండడంలో సహాయపడతాయి. కాబట్టి సమతుల ఆహారంలో భాగంగా చేపలను చేర్చుకోవడం వల్ల ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు.

# పెరుగు తింటే ఆరోగ్యానికి ఎన్నో లాభాలు

**జీర్ణక్రియకు మేలు చేసే ఆహారం**
**శరీరానికి చల్లదనం అందించే గుణం**
**ఎముకలు బలపడేందుకు సహాయం**



**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):** పెరుగు మన దైనందిన ఆహారంలో ముఖ్యమైన భాగంగా ఉంటుంది. ఇందులో ప్రోటీన్, కాల్షియం, విటమిన్లు, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. కాబట్టి ప్రతిరోజూ పెరుగు తినడం వల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పెరుగు జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి ఆహారం సులభంగా జీర్ణమయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే పెరుగు శరీరానికి సహజంగా చల్లదనాన్ని అందిస్తుంది. ముఖ్యంగా వేసవికాలంలో పెరుగు తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. దాహం, అలసట తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. పెరుగులో కాల్షియం అధికంగా ఉండటం వల్ల ఎముకలు, పళ్ళు బలంగా ఉండటానికి దోహదపడుతుంది. అలాగే రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా పెరుగు కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల ప్రతిరోజూ ఆహారంలో పెరుగు చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రతిరోజూ నడక ఆరోగ్యానికి మేలు

**శరీర బరువు నియంత్రణకు సహాయం**
**గుండె ఆరోగ్యం మెరుగుదల**
**మానసిక ప్రశాంతతకు తోడ్పాటు**

**డెస్క్, 14 మార్చి (తరంగాలు ప్రతినిధి):**ప్రతిరోజూ నడక చేయడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అత్యంత సులభమైన మరియు ప్రభావవంతమైన వ్యాయామాలలో ఒకటి. రోజుకు కనీసం అరగంట పాటు నడిస్తే శరీరం చురుకుగా ఉండటంతో పాటు అనేక రకాల వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. నడక చేయడం వల్ల శరీర బరువు నియంత్రణలో ఉంటుంది. శరీరంలో అదనంగా పేరుకుపోయే కొవ్వును తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా స్థూలకాయం సమస్యతో బాధపడేవారు ప్రతిరోజూ నడకను అలవాటు చేసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే నడక గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా జరిగేలా చేసి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను నియంత్రించడంలో కూడా నడక ఉపయుక్తంగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నడక మానసిక ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. రోజూ నడక చేయడం వల్ల ఒత్తిడి తగ్గి మనసుకు ప్రశాంతత కలుగుతుంది. సరైన నిద్రకు కూడా ఇది సహాయపడుతుంది. అందువల్ల ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజూ నడకను జీవనశైలిలో భాగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

THARANGALU DAILY NEWS
ఆదివారం15,మార్చి 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుదల

- 15వ ఆర్థిక సంఘం నిధుల బకాయిలు పూర్తిగా చెల్లింపు
- 2025--26 నిధులు త్వరగా విడుదల చేయాలని విజ్ఞప్తి
- గ్రామాభివృద్ధికి నిధులు కీలకం: మంత్రి సీతక్క

**హైదరాబాద్, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** పెండింగ్‌లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధుల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు మరో రూ.640 కోట్లు విడుదల చేసింది. ఇప్పటికే ఒక విడతగా రూ.640 కోట్లు విడుదల చేసిన కేంద్రం, తాజా విడతతో కలిపి 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొత్తం బకాయిలను పూర్తిగా చెల్లించినట్లు వెల్లడైంది. ఈ నిధులు గ్రామ పంచాయతీల అభివృద్ధి పనులకు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు మరియు ఇతర నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి సమయానికి అందజేస్తున్నందున నిధుల విడుదల వేగవంతమైందని తెలిపారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నందుకు గుర్తింపుగా కేంద్రం ఈ నిధులను విడుదల చేసిందన్నారు. అయితే 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సుమారు రూ.1,255 కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాల్సి ఉందని మంత్రి తెలిపారు. గ్రామ పంచాయతీలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ఆ నిధులు అత్యంత అవసరమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న నిధులను కూడా త్వరితగతిన విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె కోరారు. 15వ ఆర్థిక సంఘం గడువు మరో 15 రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో మిగిలిన నిధులను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. నిధులు సమయానికి అందితే గ్రామ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతాయని తెలిపారు. ఇప్పటివరకు కేంద్రం విడుదల చేసిన నిధులను నిబంధనలకు అనుగుణంగా గ్రామ పంచాయతీల్లో వినియోగిస్తామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం,



మౌలిక వసతుల అభివృద్ధి వంటి పనులకు ఇప్పటికే చేపట్టిన వ్యయాలకు అనుగుణంగా బిల్లులు చెల్లిస్తామని వెల్లడించారు. గ్రామ పంచాయతీల బలోపేతం ద్వారా గ్రామీణాభివృద్ధి వేగవంతం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించి మిగిలిన నిధులను త్వరగా విడుదల చేస్తే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం అందుకుంటాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ అటవీ అభివృద్ధిపై

# ప్రీ-బడ్జెట్ సమీక్ష

సచివాలయంలో ఉన్నతాధికారులతో విస్తృత సమావేశం

అటవీ విస్తరణ, వన్యప్రాణి సంరక్షణపై సమగ్ర చర్చ

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలతో బడ్జెట్ కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశం

ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క






**హైదరాబాద్, మార్చి 14 ( తరంగాలు ప్రతినిధి):**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో పర్యావరణ మరియు అటవీ శాఖలకు సంబంధించిన ప్రీ--బడ్జెట్ సమీక్షా సమావేశాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ, అటవీ విస్తరణ, హరితాభివృద్ధి కార్యక్రమాల అమలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు మరియు అటవీ వనరుల సమర్థ వినియోగంపై ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించారు. రాబోయే బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. సమావేశంలో రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం చేపడుతున్న కార్యక్రమాల పురోగతిని అధికారులు వివరించారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టిన ప్రణాళికలు, హరితహారం వంటి కార్యక్రమాల అమలు పరిస్థితులు, అడవుల సంరక్షణ చర్యలు వంటి అంశాలను సమీక్షించారు. అటవీ ప్రాంతాల్లో వృక్ష సంపదను పెంపొందించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు సహజ వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వన్యప్రాణి సంరక్షణ అంశంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలుచేపట్టాలని, వన్యప్రాణుల నివాస ప్రాంతాలను రక్షించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అడవుల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని ఆయన తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా అటవీ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల జీవనోపాధికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. అడవులపై ఆధారపడిన గిరిజనులు మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అటవీ ఆధారిత అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. ప్రకృతి వనరులను పరిరక్షిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే విధంగా ప్రాధాన్యతా అంశాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశించారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ సమతుల్య విధానాన్ని అమలు చేయాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గ్యాస్ కొరతతో హాస్టళ్లలో

# కట్టెల పొయ్యిలపై వంట

హైదరాబాద్ ఐటీ కారిడార్‌లో పొగ దట్టం

కమర్షియల్ సిలిండర్ల కొరతతో ఇబ్బందులు

కొన్ని పీజీలలో టిఫిన్ సేవలు నిలిపివేత

**హైదరాబాద్, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల కొరత ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఐటీ కారిడార్ ప్రాంతాల్లో ఉన్న పీజీలు, హాస్టళ్లలో వంటలు చేసేందుకు గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో నిర్వాహకులు కట్టెల పొయ్యిలను ఉపయోగించడం ప్రారంభించారు. ఈ పరిస్థితి కారణంగా భవనాల మధ్య నుంచి భారీగా పొగ వ్యాపిస్తున్న దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా అనేక పీజీలు, హాస్టళ్లలో సాధారణ వంటలు చేయడం కూడా కష్టంగా మారింది. దీంతో నిర్వాహకులు తాత్కాలికంగా కట్టెల పొయ్యిలపై వంటలు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ విధంగా వంట చేయడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లో పొగ వ్యాపించి స్థానికులకు అసౌకర్యం కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. ఐటీ కారిడార్



ప్రాంతాల్లో ఉన్న భవనాల మధ్య నుంచి పొగ ఎగిసిపడుతున్న ఫొటోలు సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చనీయాంశంగా మారాయి. గ్యాస్ కొరత ప్రభావం వల్ల కొన్ని పీజీలు, హాస్టళ్లలో టిఫిన్ సేవలు కూడా నిలిచిపోయాయి. గ్యాస్ వినియోగాన్ని తగ్గించేందుకు కొంతమంది నిర్వాహకులు పరిమితంగా మాత్రమే వంటలు చేస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఎక్కువగా నివసించే ఈ ప్రాంతాల్లో భోజన ఏర్పాట్లపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇక పరిస్థితి సాధారణ స్థితికి రావాలని హాస్టల్ నిర్వాహకులు, నివాసితులు కోరుతున్నారు. గ్యాస్ సరఫరా సమస్య త్వరగా పరిష్కారమైతే మాత్రమే హాస్టళ్లలో సాధారణ వంట ఏర్పాట్లు పునరుద్ధరించవచ్చని వారు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నగరంలో గ్యాస్ కొరతపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి

**హైదరాబాద్, మార్చి 14 ( తరంగాలు ప్రతినిధి)** రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గ కేంద్రం జోగిపేటలోని శ్రీరామ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులతో కలిసి మంత్రి ఇఫ్తార్ విందులో పాల్గొని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రంజాన్ మాసం ఆత్మశుద్ధి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో సౌహార్దం, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవించడం భారతీయ సంస్కృతి ప్రత్యేకత అని

# బీజేపీలో చేరిన పాతబస్తీ యువత

రాష్ట్ర కార్యాలయంలో భారీగా పార్టీలో చేరికలు

ప్రధాని మోదీ పాలనకు ఆకర్షితులై చేరిక

యువతకు స్వాగతం పలికిన రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాం చందర్ రావు

**హైదరాబాద్, మార్చి 14 (తరంగాలు ప్రతినిధి)::** హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో భారతీయ జనతా పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాం చందర్ రావ్ సమక్షంలో యువత పార్టీ కండువాలు ధరించి అధికారికంగా పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా కొత్తగా చేరిన యువతకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. పాతబస్తీ ప్రాంతానికి చెందిన యువత పెద్ద ఎత్తున బీజేపీలో చేరడం పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ రాం చందర్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు యువతను ఆకర్షిస్తున్నాయని అన్నారు. సుపరిపాలన, పారదర్శకత మరియు అభివృద్ధి అనే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని పేర్కొన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో మోదీ నాయకత్వం కీలకమని ఆయన





అభిప్రాయపడ్డారు. పాతబస్తీ ప్రాంత అభివృద్ధికి భారతీయ జనతా పార్టీ కట్టుబడి ఉందని ఎన్ రాం చందర్ రావు తెలిపారు. నగరంలోని పాతబస్తీ ప్రాంతంలో మౌలిక వసతులను మెరుగుపరచడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మరియు సమగ్ర అభివృద్ధి సాధించడం కోసం పార్టీ ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. నవ భారత నిర్మాణంలో యువత పాత్ర అత్యంత ముఖ్యమని ఎన్ రాం చందర్ రావు పేర్కొన్నారు. బీజేపీలో చేరిన యువత పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. సమాజాభివృద్ధి కోసం యువత ముందుకు రావాలని, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.